

## అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 13: తల్లిదండ్రులను అగౌరవ పరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ తల్లిదండ్రుల వయోవృద్ధుల వారోత్స వాల పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, మెదక్ సిడిపిఓ స్వరూప, సీనియర్ సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 14 నవంబర్ 2025 | పేజీలు : 10




ప్రజాజ్యోతి కథనానికి స్పందన

## సూచిక బోర్డులను కప్పేసిన ముళ్ళపొదలు


సూచిక బోర్డులను ముళ్ళపొదలు కప్పేయడంతో ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. అందోలు మండలంలోని అన్నాసాగర్ వద్ద పెద్ద చెరువు మీదుగా ఉన్న జాతీయ రహదారి 161 కు ఇరువైపులా ముళ్ళపొదలు ఏపుగా పెరిగాయి. రహదారిపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం కప్పేసి ప్రయాణికులకు ప్రమాద హెచ్చరికలు కనిపించకుండా చేస్తున్నాయి. ఈ ముళ్ళ పొదలు దాదాపు రెండు మూడు గజాలు రోడ్డుపైకి రావడంతో రెండు వాహనాలు ఒకేసారి పాస్ కావడం కూడా ఇబ్బందికరంగా మారింది. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అస్సలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమీపంలోని ప్రధాన పట్టణమైన జోగిపేటకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఈ రహదారి పట్ల ఆర్ అండ్ బీ అధికారులు అలసత్వం వహిస్తున్నారు.

మిగతా 2లో





## 42% రిజర్వేషన్ల కోసం ధర్మ పోరాట దీక్ష




మిగతా 2లో



## కల్హేర్ ఎస్సై రవి గౌడ్ ను సన్మానించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు...

**కాంగ్రెస్ యువ నాయకుడు మల్దొడ్డి తుకారం.**

కల్హే ర్. 13. నవంబర్ ప్రజా జ్యోతి.సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన రవి గౌడ్ ఎస్సై కి స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు. మల్దొడ్డి తుకారం. వై జితేందర్ రెడ్డి. మార్ధి. మీర్ ఖాన్ పెట్ మాణిక్యం. మహాదేవ్ పల్లి కొమ్మల పోచయ్య. బూరుగుల్ల పోచయ్య. కల్హే ర్. వీర్ శెట్టి బేగరి సాయిలు తదితర సీనియర్ యువకులు కలిసి స్థానిక మండల పరిషత్ హాల్లో ఎస్సై రవి గౌడ్ గారికి శాలువా కప్పి. పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు స్థానిక సమస్యలపై సహాయం తీసుకోవడానికి స్థానిక పోలీసుల యొక్క సహాయ సహకారాలు తీసుకోవడానికి అందరూ కలిసికట్టుగా సహాయం అందిస్తామని కాంగ్రెస్ యువ నాయకుడు తెలిపారు.

## రాజీ మార్గమే రాజా మార్గం: ఎస్సై సుజిత్




**న్యాల్కల్ నవంబర్ 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ ఎస్సై సుజిత్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...వివిధ కేసుల్లో రాజీ మార్గమే రాజా మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం సత్వర పరిష్కారం జరుగుతుందని ఎస్సై సుజిత్ అన్నారు. ఈనెల 15 తారీఖున జహిరాబాద్ కోర్ట్ నందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులో క్రిమినల్, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హద్నూర్ ఎస్సై సుజిత్ సూచించారు.




# 42% రిజర్వేషన్ల కోసం ధర్మ పోరాట దీక్ష

**సంగారెడ్డి, నవంబర్13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** తెలంగాణ రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో వెనుకబడిన తరగతులకు 42% రాజకీయ, విద్యా మరియు ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ జేఏసీ , సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఇది సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఆత్మ గౌరవ పోరాటం అని జిల్లా చైర్మన్ ప్రభుగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతానికి పైగా ఉన్నప్పటికీ, వారికి రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన వాటా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు కోర్టు తీర్పుల కారణంగా తగ్గిపోవడం బీసీల రాజకీయ భవిష్యత్తుకు నష్టం అన్నారు.

**ముఖ్య సలహా దారు వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ**

రిజర్వేషన్ల అమలుకు అడ్డంకిగా ఉన్న సుప్రీంకోర్టు విధించిన 50% పరిమితి మరియు ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

? బీసీ రిజర్వేషన్ల అమలు కోసం న్యాయస్థానాలకు సమర్పించడానికి అవసరమైన 'క్వాంటిఫైయబుల్ డేటా' (బీసీల వెనుకబాటు తనంపై గణాంకాలు) ను బీసీ కమిషన్ ద్వారా యుద్ధ ప్రాతిపదికన సేకరించి, 42% రిజర్వేషన్లను సమర్థించేలా పటిష్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరగాలంటే, 50% రిజర్వేషన్ల పరిమితిని సడలించేలా లేదా తొలగించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగ సవరణ తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ధర్మ పోరాట దీక్ష ద్వారా బీసీల చిరకాల ఆశయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తామని, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని బి సి జె ఏ సి సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి సి జె ఏ సి జిల్లా కమిటీ సభ్యులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ సంగారెడ్డి జిల్లా బీసీ జాక్ చైర్మన్ ప్రభు గౌడ్ ముఖ్య సలహాదారులు అశోక్ కుమార్ వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ వైస్ చైర్మన్ జి రమేష్ యాదవ్ యువజన సంఘాల అధ్యక్షులు కూనవేణు జిల్లా కన్వీనర్ల పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ వీ లింగయ్య ఆర్ లక్ష్మి కోకన్వీనర్లు సులగంటి సిద్దేశ్వర ఏ మానస జగదీష్ పాండురంగం రవి గోపాల్ సుదర్శన్ గౌడ్ రమేష్ గౌడ్ గీతా కార్మిక సంఘ అధ్యక్షులు జంగన్న గౌడ్ గీతా కార్మిక సంఘము శృతి మంగ గౌడ్ వడ్ల లత విశ్వపతి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

## - ఇటీవల సమస్యపై ప్రజాజ్యోతిలో వెలువడిన పలుకథనాలు

## -ఎట్టకేలకు సమస్య పరిష్కారం

**అందోలు, నవంబర్13, (ప్రజాజ్యోతి):** జోగిపేట పట్టణానికి వచ్చి పోయే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయంలో ప్రజా జ్యోతి దినపత్రికలో పలుమార్లు కథనాలు వెలువడ్డాయి. పట్టణ పరిసర గ్రామాల ప్రజల గొంతుకగా మారి సమస్యను అధికారుల దృష్టికి ప్రజా జ్యోతి తీసుకువెళ్లింది. జోగిపేట పట్టణం మీదుగా వెళుతున్న ఎన్ ఎచ్ 161 పై అన్నా సాగర్ నుంచి దానం పల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్ళపొదలు దట్టంగా పెరిగి, వాహన దారులు ఇబ్బందులు పడుతున్న అంశంపై 'సూచిక బోర్డులను కప్పేసిన ముళ్ళపొదలు..' 'ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా..' అంటూ ప్రజా జ్యోతిలో వెలువడిన కథనాలకు స్పందించిన అధికారులు సమస్య పరిష్కార దిశగా కృషి చేశారు. అధికారులు స్వయంగా వచ్చి గత రెండు రోజులుగా రోడ్డుపైకి వచ్చిన ముళ్ళ పొదలను జెసిబి సహాయంతో తొలగించారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరగాలి హౌసింగ్ డి ఈ మాణిక్యం

**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 13 :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా జరగాలని హౌసింగ్ డి ఈ మాణిక్యం సూచించారు. గురువారం మండలంలోని సంగాయి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను హౌసింగ్ డిఈ మాణిక్యం పరిశీలించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగవంతం గా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో పొందుపరచడం, బిల్లు చెల్లించడం జరుగుతుంద న్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు . ఆయన వెంట హౌసింగ్ ఏఈ సుష్మ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లు తదితరులు ఉన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసును చేదించిన జోగిపేట పోలీసులు -24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్



**అందోలు, నవంబర్13, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా జోగిపేట పోలీసులు 24 గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసును చేధించారు. జోగిపేట పట్టణంలోని సత్యసాయి కాలనీలో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న శంకరంపేట మణెమ్మ కంట్లో కారం చల్లి, నాలుగు తులాల పుస్తెల తాడును దుండగుడు లాక్కెళ్ళాడు. బాధితురాలి పిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం ఉదయం సీసీ కెమెరాల ఆదరంగా బ్రహ్మణపల్లి చౌరస్తాలో అదే గ్రామానికి చెందిన జనుముల నవీన్ ను అరెస్ట్ చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు నేరం ఒప్పుకోవడంతో జోగిపేట పోలీస్ స్టేషన్ లో సిఐ అనిల్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జనుముల నవీన్ (37) డిప్లమా సివిల్ ఇంజనీరింగ్ చదివి పఠాన్ చెరువులో ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. జనుముల నవీన్ కు భార్య ఇద్దరు పిల్లలు. చెడు వ్యసనాలకు బానిసైన నవీన్ జోగిపేటకు వచ్చి రెక్కీ చేసాడు. సత్యసాయి కాలనీలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మానేమ్మ ను గమనించాడు. వృద్ధురాలి మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెల తాడును వృద్ధురాలి కంట్లో కారం చల్లి లాక్కెళ్లాడు. లోపల రూమ్ ఉన్న కూతురు వెంకటలక్ష్మీ అడ్డుకోబోగా ఆమెను తోసేసి పరిపోయాడు. బాధితురాలి పిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుడిని సీసీ కెమెరాల ఆదరంగా 24గంటలలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్‌కు ఆమోదం తెలపాలి



## విద్యా ఉద్యోగ రంగ రాజకీయంగా ఎదగడానికి రిజర్వేషన్ ఎంతైనా అవసరం

### బీసీ ధర్మపోరాట ధర్నాలో నాయకుల డిమాండ్

**ప్రజా జ్యోతి రామయంపేట్ నవంబర్ 13,,** అనాదిగా బీసీలు వెనుకబడిన తరగతులుగా అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని జిల్లా బీసీ నాయకులు రాజీ రాములు అన్నారు తొమ్మిదో షెడ్యూల్ ప్రకారం 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం శాసనసభలో తీర్మానం చేసి శాసనం చేసిందని దీనికి ఆమోదం తెలపాలని మెదక్ జిల్లా బీసీ జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ అన్నారు మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వము స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు మైనంపల్లి హనుమంతరావు బీసీ 42 శాతం కోసం నిరంతర పోరాటం చేస్తుందన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూలో చేర్చాలి అని కోరుతూ తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈరోజు బీసీల ధర్మ పోరాట దీక్ష మెదక్ జిల్లా రామాయంపేటలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బి%ఎ% ధర్మ పోరాట దీక్ష చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, కోశాధికారి సుంకోజు దామోదర్, యువజన విభాగం అధ్యక్షులు పోచమ్మల గణేష్, బీసీ సంఘం మహిళా నాయకురాలు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ గారు.మెదక్ నియోజకవర్గ కన్వీనర్ మామిడి సిద్ధరాములు. రామాయంపేట మండలబీసీ యువజన సంఘం అధ్యక్షులు అల్లడి వెంకటేశం రామాయంపేట మున్సిపాలిటీ బీసీ సంఘం అధ్యక్షులు పచ్చటి రాములు. ధర్మారం గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం గారు. భూమ సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.



# కన్నాన్ పల్లి పెద్ద చెరువులో మొసలి!

## భయాందోళనలో గ్రామస్తులు

**అందోలు, నవంబర్13, (ప్రజాజ్యోతి):** అందోలు మండలం కన్నాన్ పల్లి గ్రామ పెద్ద చెరువులో గ్రామస్తులకు భారీ మొసలి తారసపడింది. పంట చేల వద్దకు పనిమీద వెళ్లిన రైతులకు మొసలి కనిపించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. చెరువు అంచుల పొంటి సాయంత్రం సమయంలో మొసలి సేదతీరుతుండడాన్ని గమనించిన రైతులు ఫోటోలు తీసేలోపే నీటిలోకి జారుకుంది. ఇదే విషయాన్ని గ్రామస్తులతో చెప్పగా నమ్మడానికి సంశయించారు. చెరువులోకి ఎప్పుడూ లేని విధంగా మొసలి రావడం ఏమిటని, వస్తే ఎక్కడి నుంచి వచ్చి ఉంటుందని చర్చించుకుంటున్నారు. మొసలి నీటిలో సంచరిస్తున్నట్లుగా కొద్ది దూరం నుండి తీసిన ఫోటోలు గ్రామానికి చెందిన గ్రూపుల్లో ఫార్వర్డ్ అవడంతో ఈ విషయం సర్వత్రా వ్యాపించింది. చెరువు అంచున ఉన్న పంట పొలాల రైతులు, పశువుల కాపరులు అటువైపు వెళ్లడానికి జంకుతున్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. చెరువులో మొసలి కనపడిందనే విషయం స్థానికంగా కలకలం రేపగా సంబంధిత అధికారులు మొసలి జాడను గుర్తించి, దానిని పట్టి సురక్షిత ప్రాంతానికి తరలించాలని, గ్రామస్తుల, పరిసర ప్రాంత ప్రజల భయాందోళనలను దూరం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రెండోసారి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎన్నికైన అక్షయ రతన్ బన్ను

**స్కూల్ ఫెడరేషన్ క్రీడల ఫుట్బాల్ తరపున రామాయంపేట నుండి,,,,, నల్గొండ లోరాష్ట్రస్థాయి జరుగుతున్న ఫుట్బాల్ పోటీలు,,,,,**



**రామాయంపేట ప్రజా జ్యోతి 13** రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడల తరపున రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ చెందిన అక్షయ రతన్ బన్ను నల్లగొండ లో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ స్థాయి ఫుట్బాల్ పోటీలకు రెండోసారి ఎన్నికై వారం తరలి వెళ్లాడు గురువారంతరలి వెళ్లాడు అక్షయ రతన్ బన్ను వస్తాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడల ఫుట్బాల్ కి ఎన్నిక కావడం పట్ల మెదక్ జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ బి నాగరాజు రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు

## జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.. నలుగురు అరెస్ట్

## జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**కొల్చారం (ప్రజాజ్యోతి), నవంబర్ 13:** జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం ఆధారంగా కుల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మోరు ఆలయం వెనుక గురువారం రాత్రి జూదం ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారివద్ద నుండి రూ. 16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు 52 ఆట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులు మరియు పట్టుబడిన నలుగురు జూదగాళ్లను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నా యని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు.

కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంయుక్త జిల్లా సంగారెడ్డి మెదక్ జిల్లా ఎన్నికలు నవంబర్ 16న

## జట్ల భాస్కర్

**కల్హే ర్. 13. నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త జిల్లా అయిన మెదక్ లోని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి-మెదక్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు తేది 16 ఆదివారం ఉదయం 10.00 గంటలకు సంగారెడ్డి పట్టణములో రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ అధికారుల భవనంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అని జట్ల భాస్కర్ తెలిపారు ఈ ఎన్నికలకు.. ఎన్నికల అధికారిగా శ్రీ. మామిడాల. రవికుమార్ (తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి) గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గత కార్యవర్గం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నం దున కొత్త కార్యవర్గం ను తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి-మెదక్ జిల్లాల సభ్యులు ఆదివారం జరిగే ఎన్నికలలో ఎన్నుకోవడం జరుగుతుంది. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులతో పాటు మొత్తం 23 పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఎన్నికల లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘంలో సభ్యత్వం తీసుకున్న సభ్యులు మాత్రమే పోటీచేయటానికి అర్హులు. కావున సభ్యత్వం తీసుకొన్న సభ్యులు అందరు ఈ ఎన్నికల కార్యక్రముకు హాజరుకావాలని కోరుచున్నాము. జట్ల. భాస్కర ప్రతి ఒక్కరూ పాల్గొని సంఘం యొక్క ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలంటే కచ్చితంగా ఎన్నికలలో పాల్గొని పద్మశాలి సంఘానికి ముందుకు తీసుకెళ్లే బాధ్యత సభ్యులందరికీ ఉన్నదని ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించగలరని మనవి.

# బీబీపేట్ ఫతేపూర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ సీట్ బెల్ట్ హెల్మెట్‌పై ప్రత్యేక అవగాహన



## కల్హేర్. ఎస్ ఐ రవి గౌడ్

**కల్హే ర్ 13. నవంబర్ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండల ప్రజలకు. ద్విచక్ర వాహనాలు మరియు. కార్లు. ఉన్నవాహన దారులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా స్థానిక ఎస్సై రవి గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన పై ఎస్సై రవి గౌడ్ మాట్లాడుతూ .వాహనదారులు తప్పనిసరి గా. వాహనానికి సంబంధించిన పత్రాలు. కల్గి ఉండి హెల్మెట్, సిట్ బెల్టు ధరించాలి, రోడ్ యాక్సిడెంట్ బారిన పడి ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా మానసికంగా తమ బంధువులకు రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకొని కష్ట నష్టాల పాలవుతున్న పరిస్థితులను మనము ప్రతిరోజు చూస్తూనే ఉన్నాం కావున పోలీసు వారి యొక్క సూచనలను సలహాలను చట్టం యొక్క అవగాహన తెలుసుకొని తమ కుటుంబాలకు దూరంగా కాకూడదు అనేది ముఖ్య ఉద్దేశం. అంతేగాక తల్లిదండ్రులు తమ యొక్క మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితిలోనూ తమ వాహనాలు నడిపించడానికి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదు., వాహనాల తనిఖీలు భాగంగా బీబీపేట్. పత్తేపూర్ చౌరస్తా వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి వాహన దారుడు కచ్చితత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం యొక్క వాన చట్టానుసారం అందరికీ వాహనంలో నడపడం వలన లాభంలో నష్టంలో మరియు ఇన్సూరెన్స్ అవశ్యకత తలపై ఎలిమెంట్ ఫీల్డ్ బెల్ట్ వంటి అంశాలా ై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రవి గౌడ్ ఎస్సై కల్హేర్ సూచనలు చేశారు.